


RNI: APTEL/2010/36742

న్యూస్ వార్ వార్తా పత్రిక








నల్లగొండ | epaper.news war.com | బుధవారం 3, జూన్ 2026 | సంపుటి :16 సంచిక :64 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00


# రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదు

- సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం
- తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వం
- విజన్-2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు
- రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశాం..
- ఇప్పటివరకు సంక్షేమానికి రూ.1.56లక్షల కోట్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..



సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని తెలిపారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా తాము ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ ఆవిర్భావ



దినోత్సవంలో భాగంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను సీఎం ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా తాము అడుగులు వేస్తున్నామని వెల్లడించారు.



## కర్ణాటకలో సరికొత్త రాజకీయం..

### ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ రేపు(బుధవారం) కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెంగళూరులోని లోక్ భవన్‌లో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఏర్పాట్లు శరావేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలు పాల్గొననున్నారు. క్యాబినెట్ విస్తరణ రెండు విడతలుగా జరగనుంది. బుధవారం మొదటి విడత క్యాబినెట్ విస్తరణ ఉంటుంది. డీకే శివకుమార్‌తో పాటు 10 నుంచి 12 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు.



2 లో..



## ప్రమాణ స్వీకారం చేసిన సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తులు

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులైన సంగతి తెలిసిందే. కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

2

### 2028 డిసెంబర్‌లో మళ్లీ సీఎంగా

## కేసీఆర్ ప్రమాణ స్వీకారం: కేటీఆర్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయంలో అమరవీరులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఆపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల పాలైందని వ్యాఖ్యానించారు. లివింగ్ లెజెండ్ కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ వచ్చాక నోరుందని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

వార్త 2లో

### 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి

## ప్రణాళికపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్,



99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ రామకృష్ణారావు ఈరోజు(మంగళవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ సీవీ ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామసభల్లో పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమం

## ధ్యేయంగా ప్రజాపాలన: మహేశ్ గౌడ్



వార్త 2లో

గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏళ్ల నిరీక్షణ తర్వాత ఎంతోమంది త్యాగధనుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఆవిర్భావం జరిగిందన్నారు.



2

## బీజేపీకి తమిళనాడు నేత అన్నామలై రాజీనామా

### మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్

## భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తా: కవిత

2

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నాటికి ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు.





2

## నువ్వు పిచ్చివాడివి.. నేను లేకపోతే జైలులో ఉండేవాడివి: నెతన్యాహూపై ట్రంప్ ఆగ్రహం

# కర్ణాటకలో సరికొత్త రాజకీయం..

## ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు?

బెంగళూరు, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ రేపు(బుధవారం) కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెంగళూరులోని లోక్ భవన్‌లో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఏర్పాట్లు శరావేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలు పాల్గొననున్నారు. క్యాబినెట్ విస్తరణ రెండు విడతలుగా జరగనుంది. బుధవారం మొదటి విడత క్యాబినెట్ విస్తరణ ఉంటుంది. డీకే శివకుమార్‌తో పాటు 10 నుంచి 12 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు.

### సిద్దరామయ్య మాస్టర్ ప్లాన్..

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. క్యాబినెట్ విస్తరణ విషయంలో మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య హైకమాండ్‌కు కీలక సూచనలు చేశారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు ఉండాలని స్పష్టం చేశారు. గత రాత్రి మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలాతో జరిగిన మీటింగ్‌లో ఈ విషయాన్ని సిద్దరామయ్య గట్టిగా చెప్పారు. దళిత వర్గానికి చెందిన జీ పరమేశ్వర, లింగాయత్ వర్గానికి చెందిన ఎంబీ పాటిల్, ముస్లిం వర్గానికి చెందిన జమీర్ అహ్మద్ ఖాన్‌ల పేర్లను హైకమాండ్‌కు సిద్దూ సిఫార్సు చేశారు. అయితే, ముగ్గురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనను డీకే వ్యతిరేకించినట్లు సమాచారం. తన నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి అవసరం ఏమాత్రం లేదని ఆయన హైకమాండ్‌కు చెప్పినట్టు తెలుస్తోంది.

### క్యాబినెట్‌లో వీరికి అవకాశం..

మంత్రుల ఎంపిక విషయంలో సిద్దరామయ్య కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఎంతో నమ్మకంగా పనిచేస్తున్న వారి పేర్లను ఆయన హైకమాండ్‌కు సూచించారని సమాచారం.

# ప్రమాణ స్వీకారం చేసిన సుప్రీంకోర్టు కొత్త న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులైన సంగతి తెలిసిందే. కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రోజు(మంగళవారం) ఐదుగురు కొత్త న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ శీల్ నాగు, జస్టిస్ శ్రీచంద్రశేఖర్, జస్టిస్ సంజీవ్, జస్టిస్ అరుణ్‌పల్లి, జస్టిస్ వెంకిట సుబ్రమణి జడ్జిలుగా ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా నియమితులైన ఐదుగురు న్యాయమూర్తులతో కలిపి సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరింది. సుప్రీంకోర్టులో ప్రస్తుతం జస్టిస్ బీవీ నాగరత్న మాత్రమే మహిళా న్యాయమూర్తిగా ఉన్నారు. ఇప్పుడు జస్టిస్ మోహన బాధ్యతలు చేపట్టడంతో సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య రెండుకు చేరింది. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ఉంటూ అదే న్యాయస్థానానికి జడ్జి అయిన వారి సంఖ్య 12కు చేరింది. అయితే, వయసు రీత్యా కొత్త న్యాయమూర్తుల్లో ఎవరూ సీజేఐగా పదోన్నతి పొందే అవకాశం లేదు.

# బీజేపీకి తమిళనాడు నేత అన్నామలై రాజీనామా

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసు కుంది. మాజీ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు తన రాజీనామా లేఖను సమర్పించినట్లు తెలుస్తోంది. పార్టీ తరఫున రాజ్యసభ సభ్యత్వం ఆఫర్ చేసినప్పటికీ ఆయన దానిని తిరస్కరించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో అన్నామలై భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామం తమిళనాడు బీజేపీలో చర్చనీయాంశంగా మారగా, అన్నామలై భవిష్యత్ రాజకీయ అడుగులపై ఆసక్తి నెలకొంది. ఆయన త్వరలోనే సొంత రాజకీయ పార్టీని ప్రకటించే అవకాశం ఉందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

# 2028 డిసెంబర్‌లో మళ్లీ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం: కేటీఆర్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయంలో అమరవీరులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఆపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల పాలైందని వ్యాఖ్యానించారు. లివింగ్ లెజెండ్ కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ వచ్చాక నోరుందని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'ఎత్తిన జెండా దించనని.. జెండా దించితే రాళ్లతో కొట్టిచంపమని అన్న ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్' అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. నెత్తురు పారిన చోట సాగు నీళ్లు తీసుకువచ్చింది కేసీఆర్




అని తెలి పారు. లక్షా 65 వేల ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ అని.. అల్పకులు ఏది పడితే అది మాట్లాడతారని మండిపడ్డారు. దేశమంతా కాంగ్రెస్‌ను వదిలించుకు ందన్నారు. తెలంగాణను కాంగ్రెస్.. కుక్కలు చింపిన విస్తరిలా చేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులు.. అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితి వచ్చిందన్నారు. కృష్ణా, గోదావరిని గురువుకు గురుదక్షిణగా రేవంత్ ఇస్తున్నారని ఆరోపించారు. 'రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్ వచ్చి చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? సెక్యూరిటీ లేకుండా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బయటికి వస్తారా.? రైతుబంధు లేదు.. కానీ రాహుల్ గాంధీ బంధు టింగ్ టింగ్ అని వెళ్తోంది. తెలంగాణ తల్లి ఒడ్డాణం, కిరీటం ఎత్తుకుపోతున్నారు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదు

**సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం**

**తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వం**

**విజన్-2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం**

**రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు**

**రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశాం..**

**ఇప్పటివరకు సంక్షేమానికి రూ.1.56లక్షల కోట్లు**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని తెలిపారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా తాము ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను సీఎం ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా తాము అడుగులు వేస్తున్నామని వెల్లడించారు.

### రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశాం..

రాష్ట్రంలో 2.36కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం తమకు గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతులకు అప్పు భారాన్ని తగ్గించేందుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు సంక్షేమానికి రూ.1.56లక్షల కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. ఎన్ని ఇబ్బందులున్నా రైతుల నుంచి చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పంట కొనుగోళ్లపై రైతులకు రూ.82వేల కోట్లు కేటాయించామని చెప్పారు. రైతుల నుంచి 10వేల టన్నుల తడిసిన ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

### సాగునీటి పరిస్థితి మారలేదు..

జొన్న కొనుగోలుకు రూ.1,154కోట్లు చెల్లించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణలో సాగునీటి పరిస్థితి మారలేదని అన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోస్తామని చెప్పారు. తుమ్మిడిహెట్టి నిర్మాణం కోసం మహారాష్ట్రకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో తాము ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు దేశానికి ఆదర్శంగా మారారని తెలిపారు. ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.60వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామని వెల్లడించారు. న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అత్యంత పారదర్శకంగా 67వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ఈనెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ప్రజాపాలన: మహేశ్ గౌడ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏళ్ల నిరీక్షణ తర్వాత ఎంతోమంది త్యాగధనుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఆవిర్భావం జరిగిందన్నారు. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్నో ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ సాకారమైందని మహేశ్ గౌడ్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతోందన్నారు. బీజేపీ నాయకులు ప్రజలను మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. మిగిలిన రెండున్నరేళ్లు తెలంగాణ నిర్మాణానికి పాటు పడదామన్నారు. సీఎం రేవంత్ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లి మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ అన్నవారి కుటుంబం బంగారం అయ్యిందని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని, పేదవాడి అభ్యున్నతి ధ్యేయంగా ముందుకు వెళతామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్ భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తా: కవిత

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

: హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నాటికి ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఆవిర్భావానికి 12 ఏళ్లు పూర్తైనా జయశంకర్ విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ విగ్రహాన్ని.. రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పాటు చేయకపోతే.. తమకు ఈ విగ్రహం అనుమతి ఇవ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాలి..

తెలంగాణ ఉద్యమ వీరులకును కవిత స్మరించుకున్నారు. బంజారాహిల్స్ టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమ నాయకుల సేవలను ఈ ప్రభుత్వం స్మరించుకోవాలని సూచించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన నేతలకు గౌరవం ఇవ్వాలని కోరారు.

### అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలి..

అమరవీరుల కుటుంబాలకు జులై 2వ తేదీలోగా న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్ భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోతే వంటా-వార్పు కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. అమరవీరుల త్యాగాలను మరవొద్దని ఈ ప్రభుత్వానికి సూచించారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలని కవిత పేర్కొన్నారు.

# నువ్వు పిచ్చివాడివి.. నేను లేకపోతే జైలులో ఉండేవాడివి: నెతన్యాహూపై ట్రంప్ ఆగ్రహం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన తాజా సైనిక చర్యల నేపథ్యంలో ఇద్దరు నేతల మధ్య ఉద్రిక్తతలు పెరిగినట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో దాడులను కొనసాగించడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నెత న్యాహూతో ఫోన్‌లో ఘాటుగా మాట్లాడినట్లు సమాచారం'నువ్వు పిచ్చివాడివి. నేను లేకపోతే నువ్వు జైలులో ఉండేవాడివి. నేను నిన్ను కాపాడుతున్నా. ప్రస్తుతం అందరూ నిన్ను ద్వేషిస్తున్నారు. నీ చర్యల వల్ల ఇజ్రాయెల్‌పై కూడా వ్యతిరేకత పెరుగుతోంది. అసలు నువ్వు ఏం చేస్తున్నావు' అని నెతన్యాహుపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. హెజ్‌బొల్లాకు చెందిన ఓ సైనిక కమాండర్‌ను హతమార్చేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో అమాయకులైన లెబనీస్ పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలను ఖాళీ చేయాలని అక్కడి ప్రజలను ఇటీవల ఇజ్రాయెల్ హెచ్చరించింది. లెబనాన్‌పై దాడులు చేస్తే శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ బెదిరించింది. దీంతో నెతన్యాహుతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఆ తర్వాత హెజ్‌బొల్లా నాయకులతోనూ మాట్లాడారు. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్' ద్వారా ట్రంప్ తెలిపారు.

# సీబీఎస్ఈ చీఫ్‌కు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు..

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ చైర్మన్ రాహుల్ సింగ్‌కు పార్లమెంటరీ స్థాయి సంఘం సమన్లు జారీ చేసింది. క్లాస్ 12 పరీక్షల్లో అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఊవీ) విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం,పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జూన్ 2న సమావేశం కానుంది. ఈ సమావేశానికి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు సీబీఎస్ఈ చైర్మన్ రాహుల్ సింగ్ హాజరుకావాలని కమిటీ ఆదేశించింది. ఈ సమావేశంలో క్లాస్ 12 బోర్డు పరీక్షల్లో అమలు చేసిన ఓఎస్ఎమ్ విధానం, ఫలితాల అనంతరం విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు, రీ-వెరిఫికేషన్, రీ-ఎవాల్యుయేషన్ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక ఇబ్బందులపై చర్చించనున్నారు.. అలాగే 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం అమలుపై కూడా కమిటీ వివరణ కోరనుంది. జాతీయ విద్యా విధానం (చీజూ 2020)లో భాగంగా సీబీఎస్ఈ ఈ విధానాన్ని అమలు చేస్తుండగా, కొన్ని రాష్ట్రాలు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. విద్యా వ్యవస్థలో పారదర్శకత, విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈ సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వర్గాలు తెలిపాయి.



న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# భూసారం.. మంటల్లో మాయం

వ్యవసాయం పూర్తయిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే వరి,మొక్కజొన్న, పత్తి, ఇతర పంటల అవశేషాలను చాలా మంది రైతులు త్వరగా పొలం శుభ్రం చేసుకోవాలనే ఉద్దేశంతో కాల్చివేస్తుంటారు. అయితే ఈ పంట అవశేషాల దహనం తాత్కాలికంగా సులభమైన మార్గంలా కనిపించినా,దీర్ఘకాలంలో రైతులకు,భూమికి,పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. భూసారం తగ్గిపోవడం పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో ఉండే సేంద్రియ పదార్థాలు,సూక్ష్మజీవులు నశిస్తాయి. దీని వల్ల భూమి సారవంతత తగ్గి, దిగుబడులపై ప్రభావం పడుతుంది.పొలం ఆరోగ్యం దెబ్బతినడం అవశేషాల దహనం కారణంగా నేలలోని నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు గాలిలో కలిసిపోతాయి. దీంతో రైతులు అదనపు ఎరువులు వేయాల్సి రావడంతో ఖర్చు పెరుగుతుంది. ప్రస్తుతం రైతులు పంట కాలం పూర్తి అయి తదుపరి వచ్చే పంటను త్వరగా వేయడానికి రైతులు ఈ పద్ధతిని అనుసరిస్తున్నప్పటికీ, దీని వల్ల నేల సారం, పర్యావరణం, మానవ ఆరోగ్యం మరియు వ్యవసాయ ఉత్పాదకతపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయి. భారతదేశంలో పంట అవశేషాల దహనం సమస్య భారీ స్థాయిలో ఉంది. ప్రధానంగా వరి, గోధుమ, చెరకు పంటల అవశేషాలే ఎక్కువగా కాల్చబడుతున్నాయి. మొత్తం కాల్చే అవశేషాల్లో వరి అవశేషాల వాటా అత్యధికం.

పతి సంవత్సరం దేశంలో సుమారు 500-686 మిలియన్ టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతుండగా, అందులో సుమారు 90-135 మిలియన్ టన్నుల వరకు కాల్చబడుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఈ సీజన్‌లో 67 వేలకుపైగా పంట దహన ఘటనలు నమోదయ్యాయి. ఇందులో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాలు ముందున్నాయి. తెలంగాణలో వరి, మొక్కజొన్న, పత్తి, చెరకు మరియు పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం అధికంగా ఉండటంతో ప్రతి సంవత్సరం భారీ మొత్తంలో పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. వివిధ పరిశోధనా సంస్థలు మరియు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 180-220 లక్షల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. మొక్కజొన్న పంట నుండి 35-45 లక్షల టన్నులు, పత్తి పంట నుండి 20-25 లక్షల టన్నులు, మరియు చెరకు పంట నుండి 15-20 లక్షల టన్నుల అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. అదనంగా, పప్పుధాన్యాలు మరియు ఇతర పంటల ద్వారా మరో 20-25 లక్షల టన్నుల అవశేషాలు లభిస్తున్నాయి. వీటిలో వరి అవశేషాలే అత్యధికంగా ఉండి మొత్తం అవశేషాలలో దాదాపు 45-50% వాటాను కలిగి ఉంటాయి.తెలంగాణలో కూడా పంట అవశేషాల దహనం పెరుగుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం,హనుమకొండ,మహబూబాబాద్ జిల్లాల్లో ఈ ఘటనలు పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు.2026 రబీ సీజన్‌లో తెలంగాణలో సుమారు 65.9 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఒక్క ఎకరానికి కనీసం 3 టన్నుల అవశేషాలు వస్తాయని లెక్కిస్తే, దాదాపు 1.97 కోట్ల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.దీని ఫలితంగా భూసారం తగ్గి, భవిష్యత్తులో ఎరువులపై ఆధారపడే పరిస్థితి పెరుగుతుంది.రైతు తక్షణం సమయం ఆదా చేసుకున్నా,దీర్ఘకాలంలో పెట్టుబడులు పెరిగే ప్రమాదం ఉంది. మరోవైపు, ఈ దహనం వల్ల వెలువడే పొగ వాయు కాలుష్యాన్ని పెంచుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో శ్వాసకోశ సమస్యలు, కంటి ఇబ్బందులు,ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశముంది. పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న సమయంలో భూమిని, గాలిని కలుషితం చేసే ఈ విధానం కొనసాగడం ఆందోళనకరం.ఈ సమస్యకు రైతులను మాత్రమే బాధ్యులుగా చూడటం సరైంది కాదు.యంత్రాల కొరత, అవగాహన లోపం,అవశేషాల నిర్వహణకు సరైన ప్రత్యామ్నాయాల లేమి కూడా కారణాలే. ప్రభుత్వాలు సబ్సిడీలతో యంత్రాలను అందించడం, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, అవశేషాలను సేంద్రియ ఎరువులుగా మార్చే విధానాలను



ప్రోత్సహించడం అవసరం. విద్యుత్ తీగలు, పశువులకు ప్రమాదం కలిగే అవకాశం ఉంది.పంట అవశేషాలను కంపోస్ట్‌గా మార్చడం పశువుల మేతగా వినియోగించడం మల్చింగ్ విధానంలో నేలపై పరచడం బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం సుమారు 10-15 లక్షల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా.వీటిలో వరి పంట అవశేషాలు 6-8 లక్షల టన్నులతో అత్యధికంగా ఉండగా, మొక్కజొన్న నుండి 2-3 లక్షల టన్నులు, పత్తి నుండి 1-2 లక్షల టన్నులు, మరియు ఇతర పంటల నుండి 0.5-1.0 లక్షల టన్నుల అవశేషాలు లభిస్తున్నాయి.పంట అవశేషాలను కాల్చడం తాత్కాలిక పరిష్కారం మాత్రమే.మంటల్లో మాయమవుతున్న భూసారం వల్ల భవిష్యత్ వ్యవసాయం,భూసారం, రైతుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించడం అవసరం.నేడు కాల్చిన అవశేషం రేపటి భూసారాన్ని దహనం చేసినట్టే అనే విషయాన్ని ప్రతి రైతు గుర్తించాలి.

# కొత్త క్రికెటర్ల ప్రతిభను వెలికితెచ్చిన ఐపిఎల్

న్యూఢిల్లీ,

దాదాపు రెండునెలల పాటు సాగిన ఐపిఎల్ 2026 సంబరం ముగిసింది. ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా యువ క్రికెటర్లు ఎంతోమంది తమ సత్తా చాటారు. వైభవ్ సూర్యవంశీ లాంటి వారు భవిష్యత్ ఇంటియా టీమ్‌కు తురుపుముక్కలా కనిపించినట్లే. దాదాపు రెండున్నర నెలల పాటు అభిమానులు సమ్మర్ ఎంజయ్ చేశారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఐపీఎల్ ఫైల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. వరుసగా రెండో సారి ఐపీఎల్ ట్రోఫీ సాధించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశిరచిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో గుజరాత్ టైటాన్స్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2026 ఫైల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దాంతోపాటు ట్రోఫీని ఈసారి కూడా అభిమానులకే అంకితం చేస్తున్నట్లు వెల్లడించాడు.'కోహ్లీ గురించి చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. కెరీర్‌లో అతడు సాధించలేనిది అంటూ ఏమీ లేదు. విరాట్ ఎంత గొప్ప ఆటగాడో కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మైదానంలోనే కాదు.. బయట కూడా అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. జట్టులోని ప్రతి ఆటగాడితో మాట్లాడుతుంటాడు. క్రికెట్‌కు సంబంధించిన విషయాలే కాకుండా జీవితానికి ఉపయోగపడే అంశాలపై కూడా సూచనలు ఇస్తుంటాడు. నేను ఎప్పుడూ విరాట్‌ను గమనిస్తూ ఉంటాను. నెట్స్‌లో అతడు చూపించే ఉత్సాహం, మ్యాచ్‌లో కనిపించే ఎనర్జీ ఒకేలా ఉంటాయి. అదే కోహ్లీ ప్రత్యేకత' అని పాటీదార్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో విరాట్ 675 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరుసగా రెండో కప్పును సొంతం



చేసుకోవడం ఆనందంగా ఉంది. ÷నైల్ కోసం ఇక్కడికి వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడును ప్రదర్శించాం. జట్టులోని ప్రతి బౌలర్‌ను నేను మెన్షన్ చేయాలి. కెప్టెన్‌గా ఇక్కడ నా ప్రయాణం అద్భుతం. గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ ఈసారి అంచనాలు ఉన్నప్పటికీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం. తొలి మ్యాచ్ నుంచే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మేం ఎక్కడికి వెళ్లినా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం ఏం చేసినా తక్కువే. ఈ సలానూ కప్ నమ్‌దు.. ఈ సారి కూడా ట్రోఫీని అభిమానులకే అంకితం చేస్తున్నా' అని పాటీదార్ వెల్లడించాడు. ఇదిలావుంటే వరుసగా రెండో టైటిల్ సాధించిన ఆర్సీబీ జట్టుకు, ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి కర్నాటక కాబోయే సిఎం శివకుమార్ అభినందనలు తెలిపారు. జట్టు అద్భుత ప్రదర్శనతో మరోసారి ఛాంపియన్‌గా నిలవడం కర్ణాటక ప్రజలకు గర్వకారణమని ప్రశంసించారు. విరాట్ కోహ్లీ వేగవంతమైన అర్ధశతకంతో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును గెలిపించాడు. అయితే ఐపీఎల్ ÷నైల్ వేదికపై కర్ణాటక కాబోయే శివకుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఆర్సీబీ ఫ్యాన్స్‌కు అన్యాయం జరిగిందని అన్నారు. ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సింది. కొన్ని కారణాల వల్ల మ్యాచ్‌ను మరో వేదికలో నిర్వహించారు. ఆర్సీబీ అభిమానులకు అన్యాయం జరిగింది. దీనిపై ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు' అని శివకుమార్ పేర్కొన్నారు.

## పెన్షన్ల కోసం రూ.65,886.57 కోట్లు విడుదల

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి

### సత్యవరంలో పెన్షన్లు పంపిణీ చేసిన హోంమంత్రి

విజయనగరం/అనకాపల్లి,

ఏపీ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలం గింజేరులో కూటమి నాయకులతో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 62,34,445 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రూ.2728 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పారు. కొత్తగా జూన్ నుంచి 5606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ లబ్దిదారులకు ప్రత్యేకంగా రూ.2.24 కోట్లు విడుదల చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పెన్షన్ల కోసం రికార్డు స్థాయిలో రూ.65,886.57 కోట్లు విడుదల చేశామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రితో పాటు పెన్షన్ల పంపిణీలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకురాలు బగ్గు అర్చన పాల్గొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. సోమవారం ఉదయం సత్యవరం గ్రామానికి చేరుకున్న హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. సత్యవరం గ్రామంలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అనిత పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. శ్రీరాంపురం గ్రామంలో బొడ్డపాటి వీరాస్వామి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అనంతరం ఇటీవల కాలంలో అకాల వర్షాలకు మరణించిన అరట్లకోట గ్రామానికి చెందిన ఎరకయ్య, శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

## బార్‌లో యువకుల మధ్య గొడవ

### యువతని కారుతో

### ఢీకొని చంపిన దుండగులు

చెన్నై,

ఓ బార్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవ 18 ఏళ్ల యువతి ప్రాణం తీసింది. ఈ ఘటన చెన్నై నగరంలో చోటుచేసుకుంది. నిందితులైన బాలమురుగన్ (21), జోశ్వ (19), కిషోర్ కుమార్ (19) లను పోలీసులు అరెస్టు చేశారు. మృతురాలు విల్లుపురం జిల్లాలో నివసిస్తున్న శ్రీలంక శరణార్థి యాన్సీ (18)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విల్లుపూరం జిల్లాలో నివాసం ఉండే యాన్సీ, ఆమె స్నేహితులు చెన్నైలోని ఓ ప్రైవేట్ బార్‌కి వెళ్లారు. అక్కడ యాన్సీ గ్రూప్ డ్యాన్స్ చేస్తుండగా.. అక్కడే ఉన్న మరో పురుషుల బృందం వాగ్వాదం పెట్టుకుంది. చిన్నపాటి గొడవ చిలికి చిలికి పెద్ద ఘర్షణగా మారింది. ఈ క్రమంలోనే బౌన్సర్లు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇరు వర్గాలకు సర్ది చెప్పి బయటకు పంపించారు. ÷ూర్ బయట వెళ్లిన తర్వాత కూడా వారి మధ్య మరోసారి వివాదం చోటుచేసుకుంది. బౌన్సర్లు కూడా మరోసారి రంగంలోకి దిగి రెండు వర్గాలను అక్కడి నుంచి వెళ్లిపోమని కోరారు. దీంతో యాన్సీ, తన స్నేహితురాలితో కలిసి ద్విచక్ర వాహనంపై తన నివాసానికి బయలుదేరింది. మార్గం మధ్యలో వారి బైక్‌ను ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టారు. అయితే యాన్సీ స్నేహితులు కారుపై రాళ్లు విసరడంతోనే ..వారు ఢీకొట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన యాన్సీ అక్కడికక్కడే మృతి చెందంగా.. ఆమె స్నేహితురాలు తీవ్రంగా గాయపడింది. నిందితులను కఠిన శిక్ష విధించాలని మృతురాలి కుటుంబం కోరింది. 18 ఏళ్లలోపు వారిని బార్‌లోకి అనుమతించినందుకు అధికారులు ఆ ప్రైవేట్ బార్‌ను సీజ్ చేశారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు.

## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఆత్మహత్య

### అదనపు కట్నం వేధింపులే అంటున్న కుటుంబ సభ్యులు

లక్నో,

:పెళ్ళైన రెండేళ్లకే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అనుమానాస్పద స్థితిలో మరణించిన సంఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లఖ్‌నవూకు చెందిన సాగర్ రాజ్‌పుత్‌కు 2024లో కాన్పూర్‌కు చెందిన మాన్షితో పెళ్లయింది. మాన్షి తల్లిదండ్రులు వరకట్నం కింద 7 లక్షల నగదు, ఇంటి సామాన్లు, ఇతర బహుమతులు ఇచ్చారు. కొంతకాలం వీరి కాపురం బాగానే సాగింది. ఇద్దరూ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లుగా స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సాగర్‌కు ఇన్‌స్టాలో 8 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. భార్యాభర్తలిద్దరూ కలిసి వీడియోలు చేసే వారు. ఏమైందో ఏమో తెలీదు కానీ, మాన్షి అత్తింట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కూతురి మరణంపై మాన్షి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదనపు కట్నం కోసం తమ కూతురిని చంపి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో.. 'పెళ్లి సమయంలో వరకట్నం కింద 7 లక్షల నగదు, ఇంటి సామాన్లు, ఇతర బహుమతులు ఇచ్చాం. అయినా వాళ్లకు సంతృప్తి కలగలేదు. అదనపు కట్నం కోసం నా కూతురిని హింసిస్తున్నారు. కారు కావాలని అడుగుతున్నారు. తక్కువ కట్నం తెచ్చిందని అంటూ మాన్షిని మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారు'.. వేధింపుల గురించి మాతో చెప్పుకుని మాన్షి చాలా ఏడ్చేది. మాన్షి అత్తింటి వారికి సర్ది చెప్పటం కోసం పలుమార్లు లఖ్‌నవూ వెళ్లి వచ్చాము. మా కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని శనివారం ఫోన్ కాల్ వచ్చింది. మా కూతురిది ముమ్మాటికీ హత్యే. మాన్షిని హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు' అని అన్నారు. పోలీసులు సాగర్‌తో పాటు మరో ఐదుగురిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా పట్టివేత

### 11మంది నిర్వాహకుల అరెస్ట్

హైదరాబాద్,

):తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సీఐడీ చీఫ్ చారు సిన్హా ఆధ్వర్యంలో కీలక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భారీ నెట్‌వర్క్ కార్యకలపాలను బట్టబయలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ మాఫియాపై చేపట్టిన ఈ చర్యల్లో మొత్తం 11 మంది నిర్వాహకులను అధికారులు అరెస్టు చేశారు. వీరిలో తెలంగాణకు చెందినవారితో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కూడా ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని సీఐడీ చీఫ్ చారుసిన్హా వ్యాఖ్యానించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను సీఐడీకి బదిలీ అయిన కేసులను విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కేసు పూర్తి వివరాలను చారుసిన్హా మీడియాకు వెల్లడించారు. కరీంనగర్‌లో నమోదైన డాఫా బెట్ కేసును ఛేదించామని తెలిపారు. 46 మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్‌ను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. ఈ కేసులో ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ఆర్గనైజర్లు రోజుకు రూ.8 నుంచి రూ.10 లక్షలు సంపాదిస్తున్నారని అన్నారు. 40 మంది అధికారులు ఈ కేసును విచారణ చేశారని వెల్లడించారు. 15 రోజుల సీఐడీ ఆపరేషన్‌లో ఢిల్లీ, గుజరాత్, పంజాబ్‌లో 11 మందిని అరెస్ట్ చేశారని చెప్పారు. ఇది ఒక ఇంటర్నేషనల్ బెట్టింగ్ దందా అని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో దేశవ్యాప్తంగా ఆపరేషన్ చేసి నిందితులను అరెస్ట్ చేశామని చారుసిన్హా వివరించారు. ఈ డాఫా బెట్‌పై 8 రాష్ట్రాల్లో 225 ఫిర్యాదులు, 73 క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్లపై 414 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. 108 ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్‌లను గుర్తించి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల సమన్వయంతో 37 ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్లు ఉన్నాయని వివరించారు. తెలంగాణలో మాత్రమే అందుబాటులో ఉండేలా జియో ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 25 మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కౌన్సెలింగ్ చేశామని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలు , సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఒక్క ఛాన్స్ ఇచ్చామని చెప్పారు. వారికి కౌన్సెలింగ్ చేశామని, మళ్లీ రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో 414 కేసులు నమోదు చేశామని, 108 బెట్టింగ్ యాప్‌లు బ్లాక్ చేశామని సీఐడీ చీఫ్ చారుసిన్హా పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది : ఉప్పల శ్రీనివాస్ గుప్తా

తెలంగాణ ఏర్పాటు కోసం శ్రీకాంతాచారి చేసిన త్యాగం మరువలేనిదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద తెలంగాణ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రసాధన కోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో వేలాది మంది యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి శ్రీకాంతాచారి వంటి అమరవీరులు అందించిన నిలుస్తాయని త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా అన్నారు. అమరుల త్యాగాలను ఎప్పటికీ మరువబోమని, తెలంగాణ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సెల్వచారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బరాబర్ మా అయ్య జాగీరే.. పవన్ కల్యాణ్కు మంత్రి పొన్నం కౌంటర్

తెలంగాణ మీ అయ్య జాగీరా అంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బరాబర్ మా అయ్య జాగీరే అన్నారు. ఈ ప్రాంతం మా తండ్రి, తాతల జాగీరు అని పవన్ మరోసారి తన అహంకారాన్ని ప్రదర్శించారని మండిపడ్డారు. ఇవాళ గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్ తనకు ఏపీలోనే దిక్కులేదని పవన్ స్వయంగా అంగీకరించారన్నారు. తెలుగు రాష్ట్రాలు ప్రాంతాలుగా విడిపోయి ప్రజలుగా



కలిసి ఉండాలని కోరుకున్నాం. తెలంగాణ నవ నిర్మాణంతో పవన్ కల్యాణ్ తెలంగాణలో పీకేదేముందని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణఅ బీఆర్ఎస్ లేదా బీజేపీ ఎవరో ఒకరు ఎంగేజ్ చేసుకున్న ఆర్టిస్ట్ అని, ఆయనకు సరైన స్క్రిప్ట్ ఇవ్వడం లేదన్నారు. సినిమాల్లో ఆర్టిస్టును స్క్రీన్ టెస్ట్ చేసినట్లు తెలంగాణ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ టెస్టు చేస్తున్నారనేది వాస్తవం అన్నారు.

**మమ్మల్ని గెలికితే ఊరుకోం:**

పవన్ కల్యాణ్ తెలంగాణకు రావడానికి వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. కానీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజే గెలికి నవ నిర్మాణం పేరుతో సభపెడుతామంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ఆంధ్ర ప్రజలకు ఎప్పుడూ స్వాగితిస్తుందన్నారు. మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామన్నారు. పవన్ ఎప్పుడైనా తెలంగాణకు మద్దతు ఇచ్చారా? తెలంగాణ అమరవీరులకు ఏనాడైనా అండగా నిలిచారా అని ప్రశ్నించారు.

## భారత్‌లో ఎబోలా టెన్షన్..

**ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి**

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,**

కెంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్‌గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# శ్రీ గాయత్రి కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలతో పాటు ఏఐ ఇంటలిజెన్స్ కోర్స్ ప్రారంభం

**చౌటుప్పల్ జూన్ 2 (న్యూస్ వార్ )**

గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి జాతీయ పై పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నిరీక్షణ తర్వాత ఎందరో అమరుల త్యాగ ఫలితంగా మనం స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు ప్రధానమంత్రి కళాశాలలో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ కోర్సును ప్రారంభించారు అమెరికాకు చెందిన కోర్టిపెండర్ అనే సంస్థ తో కలిసి సంయుక్తంగా విద్యార్థులకు ఏఐలో శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. కాబోయే కాలంలో ప్రపంచం మొత్తం ఏఐ మీదనే ఆధారపడి ఉంటుందని కాబట్టి కళాశాల విద్యార్థులు అందరూ ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ లైవ్ ప్రాజెక్టులపై గ్లోబల్ స్థాయిలో ప్రాక్టికల్స్ అనుభవాన్ని నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇదొక అద్భుత అవకాశం అని ప్రాజెక్టు పూర్తి చేసిన విద్యార్థులకు విదేశాలలో ప్లేస్మెంట్ మరియు కెరీర్ అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ చెనగని ఆంజనేయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



# చండూరు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చండూర్ జూన్ 2 (న్యూస్ వార్)**

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పతకావిష్కరణ అనంతరం రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో,కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, చండూర్ మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, చండూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త పాటి సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ సామ సుజాత, పెండ్యాల గీత ,మహిళా అధ్యక్షురాలు సంగెపు సువర్ణ , చండూర్ మండల మాజీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, బొడ్డు సతీష్, గండూరి జనార్ధన్, రాంగోపాల్, భూతరాజు వెంకన్న, తాందరి రవి, ఇరిగి రామకృష్ణ, తాడిశెట్టి సంతోష్, బోడ మోహన్, రాపోల్ జగదీష్, నరేష్,సుంకోజు శ్రీను, మొదలైన వారు పాల్గొన్నారు



# తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులర్పించిన బీసీవై పార్టీ

**చౌటుప్పల్ జూన్ 2 (న్యూస్ వార్)**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు బీసీవై పార్టీ సభ్యులు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమం అనేది కేవలం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం మాత్రమే కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జరిగిన మహోన్నత ఉద్యమమని ఆయన పేర్కొన్నారు ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన "నిధులు -- నీళ్లు -- నియామకాలు" అనే ప్రధాన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కరకాలం గడుస్తున్నప్పటికీ లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారని అన్నారు. ఉద్యోగ నియామకాల విషయంలో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేకపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో అత్యంత కీలక పాత్ర పోషించిన విద్యార్థులు, యువత మరియు ఉద్యమకారుల ఆశయాలు నేటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సమస్యలు, రైతుల ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రజలకు చూపించిన అభివృద్ధి చిత్రానికి, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల ప్రజలు నేటికీ అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రభుత్వాలు సంక్షేమం పేరుతో అనేక పథకాలను ప్రకటిస్తున్నప్పటికీ అవి నిజమైన అర్హులకు పూర్తిస్థాయిలో చేరడం లేదని విమర్శించారు. పేద ప్రజలను పన్నులు, సెస్‌లు మరియు వివిధ రకాల ఆర్థిక భారాల రూపంలో దోచుకోవడం తప్ప, వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కలలు కన్న "సామాజిక తెలంగాణ" ఇంకా సాకారం కాలేదన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు మరియు ఇతర బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారంలో భాగస్వామ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని స్పష్టం చేశారు. బీసీవై పార్టీ ఏర్పాటుకు ప్రధాన కారణం బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అధికారం మరియు సముచిత గుర్తింపు కల్పించడమేనని తెలిపారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మరియు ప్రజల హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. తెలంగాణ అమరవీరులు ప్రాణత్యాగం చేసింది కొద్దిమంది పాలక వర్గాల అభివృద్ధి కోసం కాదని, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం జరగాలనే లక్ష్యంతోనని గుర్తు చేశారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పాలన కొనసాగినప్పుడే వారి త్యాగాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, సామాజిక తెలంగాణ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,